దేశంలో లఘు పరిశ్రమలకి మంచి ప్రోత్సాహం లభిస్తోంది. నిజానికి లఘు పరిశ్రమలు నెలకొల్పేవారు అంత బలహీనులుకారని కొందరు వాదిస్తారు. చిన్న పరిశ్రమలని నెలకొల్పేవారు తమ స్వంత పెట్టుబడిని అధికంగా పెట్టవలసి వస్తోంది కాబట్టి వారు "బలహీన" వర్గాలకి చెందినవారు కావటానికి వీలులేదని వారు వాదిస్తారు. పెద్ద పరిశ్రమలకి అనుబంధంగా ఉండే లఘు పరిశ్రమలు మొత్తంమీద బాగా నడవవచ్చు కాని తక్కినవి అన్నీ చెప్పుకోతగినంతగా నడవవని కొందరి అభిప్రాయం. లఘు పరిశ్రమలని నెలకొల్పేవారికి ప్రభుత్వం వారు కొన్ని ప్రత్యేకమయిన సదుపాయాలు ఇస్తున్నారు కనుక వీటిని దుర్వినియోగం చేసే అవకాశాలు ఎక్కువ అని వీరు అంటూ ఉంటారు. ఈ మధ్య వెలువడిన కొన్ని వివరాలు ఇటువంటివారి వాదాలని కొంత బలపరుస్తున్నట్లు కనిపిస్తాయి. భారతదేశం మొత్తం మీద 2,32,794 చిన్న పరిశ్రమలు నెలకొల్పబడినట్లు అధికారయుతంగా చెప్పబడుతోంది. వీటిలో 24,109 "దొంగ" పరిశ్రమలుగా వర్ణింపబడుతున్నాయి. ఇవి ఉన్నాయనటానికే సాక్ష్యం లేదని అధికారులే అంటున్నారు. ఇవి కాక 53,148 మూతలుబడి ఉన్నాయిట. 2,750 తమని గురించి సమాచారం ఇవ్వటానికి ముందుకు రావటంలేదట. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకి పేరు పొందిన రాష్ట్రం కాదు. అయితే లఘు పరిశ్రమల విషయంలో మాత్రం ఈ రాష్ట్రం ప్రథమ స్థానాన్ని అలంకరిస్తోంది. ఎందుచేతనంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నన్ని పని చెయ్యని లఘు పరిశ్రమలు ఇంకే రాష్ట్రంలోనూ లేవని తెలుస్తోంది. ఇక్కడ 17,820 చిన్న పరిశ్రమలు ఉండాలి. వీటిలో 5,550 పరిశ్రమల అంతు చిక్కటం లేదుట. మరొక 2,821 "శాశ్వతంగా" మూతపడి ఉన్నాయిట. ఆంధ్రప్రదేశ్‌కి ఇటువంటి ఘనత లభించటం వలన ఈ రాష్ట్రంలో కొందరు పరిశ్రమలు నెలకొల్పటంలో ఒక రకమయిన చొరవ, సాహసం చూపలేకపోయినప్పటికీ మరొక రకమయిన వాటినయినా చూపిస్తున్నారని భావించాలి. అయితే, ఇన్ని "దొంగ" పరిశ్రమలు ఉండటానికి కేవలం దురుద్దేశ్య మాత్రమే కారణం అనుకోనక్కరలేదు. అన్ని రకాల కొరతలూ దేశాన్ని పీడిస్తున్న ఈ కాలంలో ముడిసరుకుని చీకటి బజారులో అమ్మటమే తేలిక అని "లఘు పారిశ్రామికవేత్తలు" కొందరు గ్రహించి ఆ విధంగా చేస్తూ ఉండవచ్చు. ఏది ఏమయినప్పటికీ త్వరలో ఆంధ్రప్రదేశ్ తన మొదటి స్థానాన్ని వదులుకొనగలదని ఆశించటంలో తప్పులేదు.

కామంవల్ల రాజస్థాన్ నుంచి పాక్‌కు వలస: ప్రభుత్వఖండన

న్యూఢిల్లీ, నవంబరు 11 : క్షుద్బాధ నుంచి ప్రాణాలను కాపాడుకొనేందుకు క్షామానికి గురయిన రాజస్థాన్ సరిహద్దు ప్రాంతాల నుంచి వందలాది కుటుంబాలు పాకిస్థానుకు తరలిపోతున్నాయని వెలువడిన వార్తలను నేడు లోక్‌సభలో ప్రభుత్వం ఖండించింది.

సర్దార్ మొహిందర్‌గిల్ అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ ఉప మంత్రి శ్రీ ప్రభుదాస్ పటేల్ జవాబిస్తూ యీ వార్తలను ఖండించారు.

గోల్‌కొండ జిల్లాలో ఆకలి మరణాలు సంభవించాయన్న వార్తలను అస్సాం ప్రభుత్వం ఖండించిందని, మరో ప్రశ్నకు వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే జవాబిస్తూ చెప్పారు.

—:o:—

సభాపతి విందు: ఉపసభాపతికి ఆహ్వానం లేని స్థితి

న్యూఢిల్లీ, నవంబరు 11 : లోక్‌సభ సభ్యులకి నిన్న ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు ప్రతిపక్ష నాయకుల సహకారంగాని, విందుకుగాని ఉపసభాపతి ప్రొఫెసర్ శ్రీ జి. జి. స్వెల్ హాజరు కాలేదు. ఇందుకు కారణం శ్రీ స్వెల్‌ను ఆహ్వానించక పోవడమే.

రేపు మన్యగల బిల్లులను గురించి సభాపతితో మాట్లాడదామని అన్న ప్రశ్నకు శ్రీ స్వెల్ బదులు చెబుతూ నష్టపోయినది తాడేమో, తను సీనియర్ సహచరునితో మాట్లాడడానికి ఎలాంటి కారించగలదని అన్నారు.

సభాపతులు సమావేశానికి రు. 2 లక్షలు మాత్రం మంజూరు చేశారుకాని ఖర్చు రు. 20 లక్షలు దాటిందని శ్రీ స్వెల్ అన్నారు.

—— :o:——

పుదుచ్చేరి, నవంబరు 11 : అన్నా—డి.ఎం.కె. రాష్ట్ర పార్టీ కార్యకర్తలలో ఒకరైన శ్రీ పిమ్మల్ నట్టరాంది నేడు ఆ పార్టీ సంచాలకుడిగా, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సమక్షంలో డి. ఎం. కె. లో చేరారు.

బీహారు పరిస్థితి: ప్రతిపక్షాల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 11 : బీహారు పరిస్థితిపై వాయిదాతీర్మానం ప్రవేశపెట్టడానికి అనుమతించగలనని లోక్‌సభ సభాపతి తెలిపినందున ప్రతిపక్షాలవారు నేడు లోక్‌సభలో ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించక పోవచ్చునని తెలియవచ్చింది.

ప్రతిపక్షాల నాయకులు నిన్నిక్కడ సమావేశమైన తర్వాత సభాపతిని కలుసుకున్నారు. సభాపతితో కలసి విందుచేశారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్యలు కూడా ఈ విందుకు హాజరైనారు.

సభానిని ప్రతిపక్ష నాయకులు కలుసుకున్నప్పుడు, లోక్‌సభనుంచి వ్యవసాయశాఖ మంత్రి తిరిగి రాగానే దేశంలో ఆహార పరిస్థితి, ఆకలిచావుల గురించి మరొక వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టదలచామని చెప్పారు.

బీహారు పరిస్థితిపై రేపు వాయిదా తీర్మానాన్ని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ శ్యామనందన్ మిశ్రా ప్రతిపాదిస్తారు.

పాట్నాలోను, బీహారు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను శ్రీ జయప్రకాశ్ అనుయాయులపై గతవారంలో పోలీసులు జరిపిన దమనకాండ గురించి పార్లమెంటరీ దర్యాప్తు జరిపించాలని ప్రతిపక్షాల నాయకులు రేపు గట్టిగా కోరగలరని తెలుస్తున్నది.

షిల్లాంగ్‌లోని రోటరీ క్లబ్‌లో లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ చేసిన ప్రసంగం వివాదగ్రస్థంగా వున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ విషయంపై ప్రతిపక్షనాయకులు నేడు సభాపతిని కలుసుకున్నప్పుడు వాలాసేపుమాట్లాడారు.

శ్రీ ధిల్లాన్ తన ప్రసంగం ప్రతిని ప్రతిపక్ష నాయకులకు ఇచ్చారని, దాన్ని చదివిన తర్వాత ఇరా సమస్యపై వాగ్వివాదాన్ని నివారించాలని వారు అంగీకరించారని తెలుస్తున్నది.

సభాపతి ధిల్లాన్‌కు, ఉపసభాపతి శ్రీ జి.స్వెల్‌కు ఎటువంటి ఉత్పన్నమైన వివాదంకూడా నేటి సమావేశంలో చర్చకు వచ్చింది. సభాపతి, ఉపసభాపతితో సంభాషణలు జరపాలని ప్రతిపక్ష నాయకులు సలహాయిచ్చారు.

శ్రీ ధిల్లాన్ తన ప్రసంగంలోని అంశాలను ప్రతిపక్షాలకు వివరించారని, ప్రతిపక్ష నాయకులు సంతృప్తి చెందారని లోక్‌సభ సెక్రెటేరియట్ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

మన దేశంలో ఒకే రాజకీయ పార్టీ పార్లమెంటరీ వ్యవస్థ వుండాలని శ్రీ ధిల్లాన్ షిల్లాంగ్‌లో ప్రసంగించినప్పుడు చెప్పారని వార్తలు వచ్చాయి.

పాట్నాలో సి. పి. ఐ. ప్రదర్శన

పాట్నా, నవంబరు 11 : నేడు ఇక్కడ సి. పి. ఐ. నాయకత్వాన జరిగే ప్రదర్శనలో పాల్గొనేందుకువివిధప్రాంతాలనుంచిజనం రైళ్లలోను, బస్సులలోను, పడవలలోను వచ్చి నగర మధ్య భాగంలో ఉన్న గాంధి మైదానం చేరుకున్నారు.

ఇంత వరకు వచ్చిన వారి సంఖ్య లక్షకు సైగా ఉంటుందని సి. పి. ఐ. వాయకులు అన్నారు.

గ్రామాల నుంచి వచ్చిన కొంత మంది కార్యకర్తలు వద్ద ఎర్రజండాలతో పాటు, లాటీలు, ఈటెలు కూడా కనిపించాయి. చాలా మంది ఆహార పదార్థాలు కూడా వెంట తెచ్చుకున్నారు. వీరిలో వాద్యబృందాలవారు కూడా కనిపించారు.

వీరు నగరంలోకి ప్రవేశించగానే జయప్రకాశ్‌కు, జనసంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గాంధి మైదానానికి చేరుకుంటున్నారు. పాట్నాలో 144వ సెక్షన్ అమలులో ఉంది.

రేపు ఉదయానికి ప్రదర్శనలో పాల్గొనే వారి సంఖ్య అయిదు లక్షలకు చేరవచ్చునని రాష్ట్ర సి. పి. ఐ. కార్యదర్శి శ్రీ జగన్నాథ్ సర్కార్ చెప్పారు.

రేపటి ప్రదర్శనలో పాల్గొనడానికి తమ పార్టీ కార్యకర్తలు వస్తున్న అయిదులైళ్లపై జయప్రకాశ్ మద్దతుదారులు దాడి చేశారని అయన పత్రికకు వారితో చెప్పారు.

బీహార్ శాసన సభను రద్దు చేయరాదని కోరుతూ సి. పి. ఐ. రేపు ఈ ప్రదర్శన జరుపుతున్నది.

రాంచీలో కాంగ్రెస్ అధ్యక్షునికి వ్యతిరేకంగా నల్లజెండాల ప్రదర్శన

రాంచి, నవంబర్ 11 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్ బారువా నిన్నటిరోజుకి పట్న విమానాశ్రయం నుంచి అతిథి గృహానికి వెళ్లినప్పుడు కొంత మంది యువకులు నల్లజెండాలు చూపారు.

విమానాశ్రయం నుంచి, ప్రభుత్వ అతిథి గృహం వరకు గల ఆరుకిలోమీటర్ల దారిపొడవునా జనసంఘం, ఆర్. ఎస్. ఎస్., నవ నిర్మాణ సమితి, చాత్రసంఘర్ష సమితి కార్యకర్తలు జట్టు జట్టుగా నిలబడి కాంగ్రెసు ప్రభుత్వానికి, ప్రధాన మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

శ్రీ బారువా ప్రసంగించిన ఒక సభలో కొంత మంది యువకులు రాళ్లు విసిరారు. పోలీసులు ఏడు గురిని అరెస్టు చేశారు.

బీహారులో పోలీసు రాజ్యం: బి. ఎల్. డి. ఆరోపణ

న్యూఢిల్లీ, నవంబరు 11 : కాంగ్రెస్ పార్టీ బీహార్‌లో పోలీసు రాజ్యాన్ని సృష్టిస్తోందని, శాంతియుతంగా ప్రదర్శనలు జరుపుతున్న ప్రదర్శకులపై విమానాలనుంచి బాష్పవాయువు గోళాలను ప్రయోగిస్తూ "బాంబింగ్" జరుపుతోందని భారతీయ లోక్‌దళ్ జాతీయ కార్యవర్గం నిన్న ఆరోపించింది.

కేంద్రంలోని పాసిస్టు ప్రభుత్వాన్ని పడగొట్టి ప్రజాస్వామ్యప్రభుత్వాన్ని ప్రతిష్ఠించవలసిందిగా దేశ ప్రజలకు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

—:o:—

లూనా—23 ధ్వంసం

మాస్కో, నవంబరు 11 : చంద్రమండలం మీదకు తాము ఇటీవల పంపించిన లూనా—23 రోదసీ నౌక చంద్రోపరితలంపై దిగిన వెంటనే దెబ్బతిని పోయిందని రష్యా నిన్న ప్రకటించింది.

జయప్రకాశ్ ఉద్యమం వల్ల కలిగే హాని: కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

రాంచి, నవంబరు 11 : ప్రజలకు రాజ్యాంగంఖర్చిన ప్రజాస్వామిక హక్కులను హరించడానికి, ప్రజాస్వామ్య సంస్థలో ఎన్నికైన రాష్ట్ర శాసనసభను బలవంతంగా రద్దు చేయించడానికి శ్రీ జయప్రకాశ్ ఉద్యమం ఉద్దేశించబడిందనీ, అందువల్ల ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించవలసిందనీ దేశ ప్రజలకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్‌బారువా విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసుపార్టీ నిన్న ఏర్పాటు చేసిన ఒక పెద్ద బహిరంగసభలో శ్రీ బారువా మాట్లాడుతూ, అక్రమ నిల్వదారులు, బ్లాక్ మార్కెటీర్లు, అక్రమ లాభార్జనపరులు అక్రమ రవాణాదారులపై చర్యలు, బ్యాంకుల జాతీయకరణ వంటి ప్రధానమంత్రి తీసుకున్న అభ్యుదయ చర్యలను భగ్నం చేయడం కూడా ఈ ఉద్యమం లక్ష్యమన్నారు. బీహార్‌లోని క్లిష్ట ఆర్థిక పరిస్థితి కారణంగా ఈ రాష్ట్రాన్ని ఆందోళనకు ఎన్నుకున్నారన్నారు.

బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నీలరామచేరి, కేంద్ర ఉపమంత్రి శ్రీ ధరం వీర్‌సిన్హా,బీహార్ రెవిన్యూమంత్రి శ్రీ కేదార్‌పాండే, ఐ.ఎన్.టి.యు.సి. నాయకుడు శ్రీ బిదేశ్వరిదూబే ప్రభృతులు కూడా మాటాడారు.

జనసంఘ్ కార్యకర్తలచే 12 గంటల నిరాహారదీక్ష

యీ నెల 4న ప్రశాంతంగా వ్యవహరించిన ప్రదర్శకులపై పోలీసులు జరిపిన లాటీ చార్జీకి నిరసన తెలియజేయాలని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ చేసిన విజ్ఞప్తిపై శ్రీ నరేంద్రదత్‌శర్మ నాయకత్వాన జనసంఘం కార్యకర్తల బృందం నిన్న పాట్నాలో 12 గంటల పాటు నిరాహార దీక్ష చేశారు. పోలీసు కాల్పులపై ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని వీరు కోరారు.

బీహార్‌లో ప్రజా ఉద్యమాన్ని అణచివేయడానికి సి.ఆర్.పి.ని, సరిహద్దు భద్రతా దళాన్ని పిలిపించడాన్ని ఖండిస్తూ సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ వర్గం నిన్న న్యూఢిల్లీలో ఒక తీర్మానం చేసింది.

జె. పి. ఉద్యమానికి మద్రాసులో నిరసన

బీహారులో శ్రీ జయప్రకాశ్ ఉద్యమానికి నిరసనగా ఉత్తర మద్రాసులోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు యువజన కాంగ్రెసు కార్యకర్తల బృందం, మహిళా విభాగానికి చెందిన కార్యకర్తలు నిన్న నిరాహార ఉక్క జరిపారు.

జయప్రకాశ్‌తో చంద్రశేఖర్ చర్చ

కాంగ్రెసు పార్లమెంటరీ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్, బీహార్ సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యేంద్రనారాయణ్‌సిన్హా నిన్న పాట్నా నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లే ముందు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌ను కలుసుకున్నారు. వీరు శ్రీ జయప్రకాశ్‌తో అరగంట సేపు చర్చలు జరిపారు.

ఈ నెల 4న మంత్రుల గృహాల వద్ద జరిగిన ధర్నాలో పాల్గొన్నందుకు శ్రీ సిన్హాను అరెస్ట్ చేశారు. ఈయనను నిన్న ఉదయం విడుదల చేశారు.

వెండి ధర

నవంబరు 11 :

హైదరాబాదు మార్కెట్.

వెండి 1 కిలో రు. 1170—00
" 10 గ్రాములు రు. 12—25

రాశిఫలం

12-11-1974 మంగళవారం

శక సం. 1896 కార్తీకమాసం 21

★ మేషం : మీ ప్రయత్నాలు సులువుగా సఫలమౌతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ వృషభం: మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. దైవకార్యాలు నెరవేరతాయి.

★ మిథునం : వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ కర్కాటకం : మీ కార్యక్రమాలు అడ్డుపడిగా ఉంటాయి. సాటివారిలో గౌరవం లభించగలదు.

★ సింహం : వృత్తిలో సాటివారితో పోటీ తగ్గుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

★ కన్య : ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

★ తుల : మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు.

★ వృశ్చికం : అనవసరమైన శ్రమకలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

★ ధనుస్సు : రావలసిన డబ్బు అందుతుంది. నూతన విషయాలను తెలుసుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మకరం : మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

★ కుంభం : వృత్తి వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మీనం : ఉద్యోగంలో యెవరినీ విశ్వసించి నమ్మడం తగదు. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

—మహేష్

సంతానము-సౌభాగ్యము

ఈ పేరును తన రెండవ చిత్రానికి పెట్టినట్టు రవికాజకంబైన్స్ అధినేత కేశన జయరామ్ చెప్పారు. ఇదొక సంసార పక్షంగా సాగే కథ అనెడి నిజాన్ని మకుటం తెలుపుతూంది.

ఈ జయరామ్ నిర్మించిన మొదటి చిత్రం "మరపురాని తల్లి" ధన విజయాన్ని, బ్యానర్ నిలవను తెచ్చి పెట్టింది. దర్శకత్వం నిర్వహించిన డి. ఎస్. ప్రకాశరావుకు మంచి పేరు వచ్చింది.

మొదటి చిత్రం కథకన్నా యిప్పటికథలో హృదయాన్ని స్పందించే ఘటనలు ఎక్కువ వున్నాయి అన్నారు పాటోలోవున్న జయరామ్. వీరిది నెల్లూరు మండలం. కథలు రాయడం హాబీ.

విజయనిర్మల రెండు పాత్రలను పోషించడం ప్రత్యేక ఆకర్షణగా వున్న యీచిత్రంలో హీరో కృష్ణ వెరైటీ వేషాన్ని వేస్తున్నట్టు జయరామ్ చెప్పారు.

ఫ్యామిలీ ఆడియన్స్‌కి నచ్చే కథలెన్ని వచ్చినా, వాటికి ప్రజాదరణ లభిస్తుంది, నిర్మాతకు కాస్తోకూస్తో లాభాలను అర్జించి పెడుతుంది అంటున్నారు యీ పాటోవ్యక్తి.

చిత్రసమీక్ష :

సత్యానికి సంకెళ్ళు

"పేదలందరిది ఒకటేకులమని, పేద జనం కలిసుంటే బలమని" చాటివెప్పే లక్ష్మీ చిత్రవారి "సత్యానికి సంకెళ్ళు"లో ఒక సాంఘిక ప్రయోజనం కన్పిస్తుంది. ఈ చిత్రాన్ని డైరెక్టు చేసిన కె. ఎస్. ప్రకాశరావు దక్షత కలిగిన దర్శకులలో ఒకరు. అయన ఈ చిత్రం కథను కూడా రూపొందించారు. "లేనివాడు చేస్తే అది దొంగతనం, వున్నవాడు చేస్తే అది దేశభక్తి పరిశ్రమ" అంటూ సమాజంలోని కుళ్ళును కడగటానికి నడుంకట్టిన యువకునిగా కృష్ణ, "కళ్ళున్న అంధులార తెరవండి కళ్ళు" అంటూ సాటిజనాన్ని జాగ్రతం చేసిన యువతి లక్ష్మిగా వాణిశ్రీ, "నీ చేతికి అయిదు వేళ్ళు నా చేతికి అయిదువేళ్ళు" అంటూ చేదాంతం చెప్పిన పెద్దమనిషిగా సత్యనారాయణ ప్రతిభావంతంగా నటించారు. గానాబజానా యువతిగా శుభ కొత్త తరహా నటన ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రాజబాబు మంచిహాస్యం అందించాడు. రమాప్రభ, చంద్రమోహన్ ప్రభృతులు కూడా ఇందులో వున్నారు. ఆత్రేయ, శ్రీశ్రీ, కోసరాజు వ్రాసిన పాటలు, వాటికి చక్రవర్తి కూర్చిన బాణీలు ఈ చిత్రానికి బలాన్ని చేకూర్చాయి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల పాడిన "నీకూ నీవారులేరు నాకూ నా వారు లేరు"పాట, "అంతా ఒకట్టె పోరాడాలి, అన్యాయాలనే హతమార్చాలి" పాట జనాదరణ పొందుతాయి. మాటల రచయిత గొల్లపూడి మంచిచెణుకులు విసిరారు.

అన్నివర్గాలవారి మన్ననలను అందుకోగల "సత్యానికి సంకెళ్ళు" చిత్రాన్ని విజయా కంబైన్స్ వారు విడుదల చేశారు.

—వెంకట్రావ్.

సంక్షిప్త వార్తలు

సామర్లకోట

ఇక్కడ జరిగిన బాల్‌బ్యాట్‌మెంటెన్‌పోటీలో సర్పవరం జట్టు గెలుపొందింది. శ్రీయుతులు పి. ఎం. మురళీకృష్ణ (సర్పవరం) కె. సుబ్బారావు (తెనాలి) సిహెచ్. వి. వి. సత్యనారాయణ (సామర్లకోట)పిచ్చయ్యలకు సన్మానం చేశారు.

శ్రీ ఇ. వి. రామమూర్తి స్వాగతం పలికారు. శ్రీ ముప్పన రామారావు ప్రసంగించారు.(శ్రీమతి శ్రీదేవి రమణమూర్తి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ సి. వెంకటచలం వందన సమర్పణ చేశారు.

బందరు

ఆరంట సర్వవెంకట సముద్రయ్య సడక పోటీలో ఎన్నో పర్యాయాలు గెలుపొందారు. లయన వయస్సు 32 సంవత్సరాలు. కోనేరు చుట్టూ 20 చుట్లు 16 నిముషాలలోనే నడిచి పలువురి ప్రశంసలకు గురయ్యారు. శ్రీలంక పల్లి వెంకట్రామయ్య అధ్యక్షతన సభజరిపి శ్రీ సముద్రయ్యకు సడకశ్రీ బిరుదు ప్రదానం చేశారు. (స్వ. వి.

అమలాపురం

కోనసీమ చెస్ అసోసియేషన్ సంఘంకు శ్రీ కొత్త ప్రసాదరావు అధ్యక్షులు.(శ్రీ కోటిపల్లి సత్యనారాయణరావు వైస్ అధ్యక్షులుగాను, శ్రీ సంకు రామయ్య ఉపాధ్యక్షులుగాను, శ్రీ కె. ప్రభాకరం ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ భరణి రోయ కృష్ణ అల్లరైజరుగాను, శ్రీ వై. రాజారావు కోశాధికారిగాను ఎన్నికయ్యారు. (స్వ.వి)

రాజమండ్రి

కళ సాహిత్యపరిషత్ శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి 109వ జయంతి సందర్భంగా అధ్యక్షులు జరిగింది. శ్రీ జి. పుణ్యమోక్షరావు అధ్యక్షులు జరిగింది. శ్రీ పుణ్యమోక్షరావు, శ్రీ కె. వి. నరసరావు, శ్రీ పిల్లుట్ల సూర్యనారాయణ, శ్రీ వి. నరసరావు, శ్రీ కొండపల్లి సీతారామయ్య, శ్రీ కె. వి. నరసరావు, శ్రీ సి. ఎం. సుబ్బారావు కూడా మాట్లాడారు.

శ్రీ పుణ్యమోక్షరావు అధ్యక్షతన జరిగిన అష్టావధాన శ్రీ తాళ్ళపల్లి బ్రహ్మయ్య అధ్యక్షులుగా, శ్రీ బుగ్గపోలు అప్పారావు, శ్రీ కె. వి. నరసరావు సమస్యలు పూరించారు. (స్వ.వి)

బాలకాండం
యామినీపతిపద్మనాభస్తుతి

5 వ సర్గ

సూతమాగధ సంబాధం
శ్రీమతీ మిథుల ప్రభాం
ఉచ్చాట్టాల ధ్వజవతీం
తతఘ్ని శత సంకులామ్ 11

అయోధ్యలో పంది మూగధుల సందడి ఎక్కువగా ఉంటుంది. సీరి సంపదలలో ఆ పట్టణం లక్ష్మీదేవి విలాసంగా నివ్వుటూన్నట్టు శోభాయమానంగా ఉంటుంది. కోట బురుజులు ఎంతో ఎత్తయినవి. ఆ బురుజులపై జెండాలు ఆకాశాన్ని తాకుతూ ఉంటాయి. బురుజులనిండా లెక్కలేనన్ని మారణయంత్రాలు (బండి ఫిరంగులు) 'మా వని ఎప్పుడు' అన్నట్టు సిద్ధంగా ఉంటాయి.

(శత్రువు అక్కడక్కడ కొన్ని పురాతన కోటబురుజులపైన ఫిరంగులున్నాయి. వీటిని అక్కడక్కడ సాంధికగా అమర్చి యుద్ధంలో వినియోగించే వారున్నీ, మిగతా కాలములో కూడా కోట బురుజులపైన ప్రేలందానికి సిద్ధంగా పుండేవన్నీ చరిత్ర నిల్చి తెలుస్తున్నది. పందలకొంది ప్రాంతము పంచేది— అని తతఘ్నికి పర్యాయపదం. ఒక యంత్రం అనేక తుపాకులు పాలమార్పుగా అనేది అనాడే ఉండు ప్రసిద్ధమైనట్లు ఉన్నది. అలాటి అయుధాలు దశరథునకు అసంఖ్యాకంగానున్నాయని భావం)

వధూ నాటకం సంఘైశ్చ
సంయుక్తాం సర్వతః పురీం
ఉద్యానాప్ర పణోపేతాం
మహతీం సాలమేఖలామ్ 12

అయోధ్యలో స్త్రీలు నేర్చుకోడానికి ప్రత్యేక నృత్య శాలలు నలుదిక్కులాఉన్నాయి. పౌరులు సాయం సమయాలలో విశ్రాంతి కోసం వచ్చి కూర్చునే ఉద్యాన వనాలు జేజుగా పెరిగిన మామిడి చెట్లతో కనుపండువుగా ఉన్నాయి. ఆ పురీమ తత్కిరి ప్రాకారం దేవ నిర్మితమైన ఒడ్డాణము లాగా మనోహరంగా ఉన్నది.

(పద్ది చెట్టుకి సాంబ అనేపేరు. చెట్టు గోడపి చుట్టూ చుట్టంగా పెరిగిన పద్ది చెట్టు ఒడ్డాణం లాగున్నాయి అని చెప్పబడ్డు. ఉద్యాన వనాలలో మామిడిచెట్టుని చెప్పడం— మామిడి కర్ర పుర్వాలలో ప్రథమ గణ్యం. మామిడి మొదలైన ఫల వృక్షాలు అనాటి "పార్కు"లలో ఇప్పటికీ ఉండేవి. ఈ నాటి పార్కులలో పారుల జీవరంగాగా పనువనూ, పరిసరాలనూ లేని గడ్డి పుష్పాలమొక్కలే అగ్ర గణ్యాలు— ఫల వృక్షాల పేరే నిండు సున్న.)

(ఒక వ్యాఖ్యాత "శాల మేఖలాం" అని వ్రాయడం అర్థ దోషం. 'శాల' అన్నదే ప్రాకారం అనే అర్థం లేదు. మన్నికైన చెట్టు— అనే అర్థమూ రాదు. 'శాల' అంటూనే సార్థకం. మిగిలిన వన్నీ వర్ణనలూ 'శాల' అని వ్రాశారు.)

(సశేషం)

జీవితపు పరుగు

కేశవ

ఆలంబణం కట్టేసినంత బాధపడి పోతారు. 'ఇలాంటివన్నీ టిఫిన్ కింద లెక్క మా వాళ్లకి— భోజనం అంటే అన్నమే, ఎన్ని రకాలుగా వండినా, ఆ కూరతో కదా. మిగుంగోరే ఎలా?' అని, 'ఏం ఎండాలి అంటూ తల బట్టలు కొట్టుకుంటూ వుంటుంది గృహిణి. అంచేత అటువంటి ఆడదాని పనిని చాలా తక్కువగా అంచనా కట్టి, తోపేరాలనే వాళ్లని చూస్తే, నాకూ బళ్లు మండుతుంది.

ఈనాడు మార్కెట్లో ఎంతలు పుస్తకాలకింత గిరాకీ ఎందుకుంది? ఆడవారందరికీ వంటరాక కొన్ని చదివి చేయడంవల్ల కాదు. కొత్తరకాలేమైనా తెలుస్తాయేమోనన్న కుతూహలమే— అంటారేనా వాటిని కొనిపిస్తూంది. 'వంటల పుస్తకాలు రాసుకొండి సాహిత్యం జోలికి రాకండి' అంటూ హెచ్చరించారొకాయన. అక్కడికి సాహిత్య రథానికి రెండు చెక్రాలూ తలా లోకా మిగతాళ్ళ అయినట్టు! వారి నిలో నాకు నచ్చింది. వేరొక వో వంటలపుస్తకం రాస్తున్నారు పేరు 'అది'. ఇది వంటల గురించే రాదు— ఆరోగ్య సలహాలు, వాటి విలువలు కూడా మామూలు ఆడవాళ్ళకి, వంట చేయడంలేదు సుగవాళ్లకి రాసేలా రాశారాట! ఏ పదార్థాన్నో ఏ విటమిను ఉన్నాయి, అని దాని కుండా ఎలా వండుకోవాలి, అసలు వండే పద్ధతులు లేమిటి, ఏవి ఎందుకు శ్రేష్ఠమైనవి, మన నాయనమ్మల కాలంలో వంట రీతులు పుస్తకాలు ఎందు కుండడం లేదు— ఎన్నెన్నో అరుదైన పదార్థాలు సంబంధించిన విశేషాలు దట్టంగా వుంటాయి కదా— ప్రతిరోజూ నేను ఒక పుస్తకంలో వర్ణన చదివి, అందులో పేర్కొనబడిన పదార్థాలు ఎలా వుంటాయో అని ఊహించుకుంటాను. ఇదంతా నేను చదివి, ఆ

వధువు కావలెను

సరళంగా, అందంగా, అందంగా వున్న శ్రీలు ఏదైనా సంబంధములు కావలసినవారు మాకు సంప్రదించండి. Wedding Links, 19 Nagamani garden Street, Madras 600001

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీశాఖ

అటవీ సంపద అమ్మకము

1974 వ సంవత్సరము గిద్దలూరు ఫారెస్టు డివిజనులోని గిద్దలూరు, గుండ్లకమ్మ, తురిమెళ్ళ, నూర్నాపురం, ఎర్రగొండపాలెం మరియు గంజివారిపల్లి రేంజిలకు సంబంధించిన, రిజర్వు మరియు అన్ క్లాజర్డ్ అడవులలో, టిడి (బుంబి) ఆకులను త్రుంచి తీసుకొని పొట్లకు, గట్టి పుడుకలు, గ్రీ గిద్దలూరు డివిజన్ ఫారెస్టు ఆఫీసరు గారింటి గాని లేక వారి ప్రతినిధిచే గాని, 27—11—1974 వ తేది, ఉదయము 11—00 గంటలయందు, గిద్దలూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసు ఆవరణలో బహిరంగముగా వేలము చేయబడును. ఇంటమీటు మూలముగా తెలియ చేయబడ్డవారు.

వేలము పూర్తి వివరములకు శ్రీ గిద్దలూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరుగారిని స్వయముగా గాని లేక పోస్టుద్వారా గాని, సంప్రదించి తెలుసుకొనవచ్చును.

(సం) యస్. చంద్రవాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
గిద్దలూరు డివిజను, గిద్దలూరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆదిమజాతుల సంక్షేమ శాఖ

స్టేట్ స్కాలర్‌షిప్పులు 1974-75

నోటిఫికేషన్ II

ఈ క్రింద వివరించిన స్కాలర్‌షిప్పులకు అర్హులు పొందుటకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని పుట్టిన లేక నివసించియున్న షెడ్యూల్ తెగలు, డీనోటిఫైడ్ తెగలు, సంచార నివాస గిరిజనులు, మరియు నెమిడాడిక్ తెగల నందియు మరియు తల్లి తండ్రులు లేక సంరక్షకుల యొక్క సంవత్సర ఆదాయము రూ 3,600/— మించకుండా యున్నట్లయిన లబ్ధిదారు గుర్తించబడిన ప్రి—మెట్రిక్ కోర్సులందు చదువుచున్న విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నది. నిర్ణీత కాలములో అందుకొనబడు దరఖాస్తులు ప్రోసీడేయబడును. దరఖాస్తుల ఫారములను కడు జాగ్రత్తగా చదివి మరియు ఏ విధమైన మినహాయింపు లేకుండా తప్పక పూర్తి చేయబడును. సరిగా పూర్తి చేయని దరఖాస్తులు తిరస్కరింపబడగలవు. దరఖాస్తుల నందు కేటాయింపులకు తగిన విధముగా స్కాలర్‌షిప్‌ల సంఖ్య మరియు మంజూరు చేయబడును.

గుర్తింపబడిన హాస్టళ్లయందు నివసించుచు మరియు 11 వ తరగతి మరియు అంతకన్న చదువుచున్న విద్యార్థులకు (ప్రి—మెట్రిక్)

స్టేట్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు :

1973—74 సం. నందు నెమ్మదిగా స్కాలర్‌షిప్పులు పొందిన విద్యార్థులు విడివిడిగా నిర్ణీత ప్రోఫార్మాలో తమ దరఖాస్తులను నిర్ణీత ప్రోఫార్మాలో ఆయా విద్యాసంస్థల అధికారుల ద్వారా ఆయా జిల్లాలకు సంబంధించిన జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు / జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసరు మరియు కర్నూలు, నిజామాబాదు, మరియు నెల్లూరు జిల్లాలకు సంబంధించిన వార్డెన్ కమ్ ఎడ్యుకేషన్ ఆఫీసరుకు తేది 15 నవంబరు 1974 నాడు గాని, అంతకు ముందు గాని చేరునట్లు పంపవలెను. అప్పుడే అందిన దరఖాస్తులు ఫారములు ఆయా విద్యా సంస్థల అధికారుల యొక్క లక్ష్యార్థమై స్టేట్ లెవెలు జిల్లా అధికారుల నుండి పునఃపరిశీలన పొందబడును. 1973—74 సంవత్సరము స్కాలర్‌షిప్పులు పొందియున్న విద్యార్థులు వేరువేరుగా ఆయా సంబంధిత అధికారులు తమకు లభ్యమైన స్టేట్ లెవెలు జిల్లా అధికారుల నుండి పునఃపరిశీలన పొందవలెను. 1973—74సంవత్సరము స్కాలర్‌షిప్పులు పొందియున్న విద్యార్థులు వేరువేరుగా అందుకొనబడు దరఖాస్తులు ప్రోసీడేయబడును. దరఖాస్తుల ఫారములను కడు జాగ్రత్తగా చదివి మరియు ఏ విధమైన మినహాయింపు లేకుండా తప్పక పూర్తి చేయబడును. సరిగా పూర్తి చేయని దరఖాస్తులు తిరస్కరింపబడగలవు. దరఖాస్తుల నందు కేటాయింపులకు తగిన విధముగా స్కాలర్‌షిప్‌ల సంఖ్య మరియు మంజూరు చేయబడును.

హాస్టళ్లయందు నివసించు మరియు 11 వ తరగతి మరియు అంతకన్న చదువుచున్న విద్యార్థులకు (ప్రి—మెట్రిక్)

స్టేట్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్పులు :

1973—74 సం. నందు నెమ్మదిగా స్కాలర్‌షిప్పులు పొందిన విద్యార్థులు విడివిడిగా నిర్ణీత ప్రోఫార్మాలో తమ దరఖాస్తులను నిర్ణీత ప్రోఫార్మాలో ఆయా విద్యాసంస్థల అధికారుల ద్వారా ఆయా జిల్లాలకు సంబంధించిన జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరు / జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసరు మరియు కర్నూలు, నిజామాబాదు, మరియు నెల్లూరు జిల్లాలకు సంబంధించిన వార్డెన్ కమ్ ఎడ్యుకేషన్ ఆఫీసరుకు తేది 15 నవంబరు 1974 నాడు గాని, అంతకు ముందు గాని చేరునట్లు పంపవలెను. అప్పుడే అందిన దరఖాస్తులు ఫారములు ఆయా విద్యా సంస్థల అధికారుల యొక్క లక్ష్యార్థమై స్టేట్ లెవెలు జిల్లా అధికారుల నుండి పునఃపరిశీలన పొందవలెను. 1973—74సంవత్సరము స్కాలర్‌షిప్పులు పొందియున్న విద్యార్థులు వేరువేరుగా ఆయా సంబంధిత అధికారులు తమకు లభ్యమైన స్టేట్ లెవెలు జిల్లా అధికారుల నుండి పునఃపరిశీలన పొందవలెను. (సంతకం)

హెచ్. యస్. పి. ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్ నందు ఉత్తీర్ణులైనారా, అయిన యెడల ఉత్తీర్ణత తెలుపు సర్టిఫికేటు యొక్క అటెస్టెడ్ కాపీ ఒకటి పంపవలెను.

4. (i) హాస్టళ్ల వివరము (బోయింగ్ నందు ఉత్తీర్ణులు అయినారా,
(ii) చదివిన హాస్టళ్ల పేరు, మరియు హాస్టల్ వివరము (బోయింగ్ నందు నందు ఉత్తీర్ణత పొందిన యెడల మరియు నెల.

5. హాస్టళ్ల వివరము (బోయింగ్ నందు ఉత్తీర్ణత పొందిన తరువాత హాస్టళ్ల మరియు వివరము ఇవ్వగలరు ఎందు ఎలుసుకుంటే ...

6. ఫ్యామిలీ మంత్లీ 2 యిచ్చు, కులము, జిల్లా పేరు (బోయింగ్ నందు కేటగిరి పేరు, మరియు వివరము.

(i) ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్ నందు ఉత్తీర్ణులైనారా, ఆయిన యెడల ఉత్తీర్ణత తెలుపు సర్టిఫికేటు యొక్క అటెస్టెడ్ కాపీ ఒకటి పంపవలెను.

7. ఇతర వివరములు మీ చేయుచున్న లభించిన యెడల దాన్ని కూడా తెలియజేయగలరు.

పూర్తి పేరు మీ యొక్క సంతకము

లేఖన స్థానము దరఖాస్తులు పంపు అధికారి యొక్క పేరు మరియు హోదా
(పెద్ద అక్షరములలో పేరు)

తేది ..... మీ .....

హోమియోపతి

హోమియోపతి వైద్యశాస్త్రము నేర్చుకొనుటకు నివసరుంటే 50% తపాలాతో వివరించబడుతుంది. ఇంటర్నేషనల్ హోమియోపాథిక్ ఇన్‌స్టిట్యూట్, 3/186, మౌంట్ రోడ్, మద్రాస్ 600002

టైపింగ్

మోటార్ డ్రైవింగ్, రేడియో మెకానిక్స్, స్టేషనరీ సామాన్లు, టెలిఫోన్ ఆపరేటర్స్ ఉద్యోగార్థులకు వివరాలకు 25 పైసల స్టాంపు పంపుడు.
A. P. T. T College (Recognised) Tilak Road, Tirupati.

ది ఏటికొప్పాకలో ఆపరేటివ్ అగ్రికల్చర్ & ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్: నెం M:191

(దర్శపూడిపల్లి) ఏటికొప్పాక పి. ఓ, విశాఖపట్నం జిల్లా, (ఆంధ్రప్రదేశ్)

చెరుకు రవాణా పనులకు

టెండరు నోటీసు

1974—75లో రాబోవు చెరుకు గానుగ ఆడు కాలములోనూ క్రింజనికలందిన కొనుగోలు కేంద్రములు నుండి గారీడ్వారా చెరుకురవాణా పనులు చేయుటకుగాను శక్తిచేత, ది సెంట్రల్ కొప్పాక కో—ఆపరేటివ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ సొసైటీ లిమిటెడ్, ఏటికొప్పాక పోస్టు, విశాఖపట్నం జిల్లా, వారిచేత తేది 20—11—1974 సా.4 గంటలవరకు లేకపోతకుముందు చెరుకట్టుగానీల్లు టెండర్లు కోరబడుతున్నవి. ఇందుకుసంబంధించిన వివరములు మరియు నిబంధనలు మరియు దరఖాస్తు ఫారములను పొందగోరువారు వారిని తేది 20—11—1974 పనకు ఆఫీసు పని దినములలో యేవైనా ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

ఒక్కొక్క కొనుగోలు కేంద్రమునకు విడివిడిగా ఒక్కొక్క టెండరు దరఖాస్తులు దాఖలు చేసికొనవలెను.

వరుస నెం.	కొనుగోలు కేంద్రం పేరు	ఫ్యాక్టరీకి గల దూరం కి.మీ.
1.	తంగెడు	13.70
2.	కోడూరు	13.70
3.	రాయవరం	13.70
4.	ఎల్లమంచిలి	27.30
5.	తుమ్మపాలెం	27.40

ఏటికొప్పాక పి. ఓ. —531082. | సి. ఎ. బంగారు రాజు అధ్యక్షులు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అర్హత గలిగినట్టి లేదీ హోల్డు విడిటెండర్లకు మా తమము

నోటిఫికేషన్

ఉస్మానియా జనరల్ హాస్పిటల్, హైదరాబాద్, మరియు కింగ్‌కోఠి హాస్పిటల్, నిజాంకుటుంబం నందుగల (2) రెండు యాంత్ర జనరల్ నిక్ వర్కింగ్ (బెయింగ్ నంబు కొరకు ప్రదేశము పొందుటకుగాను, 1962 లేక అంతకుముందుగా మెడికల్ అండ్ హాల్టు సర్వీసెస్ డిపార్టుమెంటు వారిచే ఉద్యోగములందు నియమింపబడిన కాలిఫైడ్ హాల్టు విభాగము నుండి యీ క్రింది నిర్ణీత ప్రోఫార్మాలో దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తుదారు సెర్టిఫికేట్/ఎమ్. ఎస్. ఎస్. సి./హెచ్. ఎస్.సి లేక అందుకు సమానమైన అర్హతలు పొందియుండవలెను.

దరఖాస్తులు తేది 25—11—1974 నాడు లేక అంతకుముందుగా డిస్ట్రిక్టు మెడికల్ & హెల్టు ఆఫీసరు లేక అందుకు సంబంధించిన అధికారి ద్వారా దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ హెల్టు సర్వీసెస్ సుల్తాన్ బజార్, హైదరాబాద్ (ఏపి) వారి అధికారి సంతకి అయినటువంటి డైరెక్టర్, ఆఫ్ మెడికల్ అండ్ హెల్టు సర్వీసెస్, (బ్యూరో ఆఫ్ మెట్రిపాలిటన్ హెల్టు) వారి ఆఫీసుకు చేరునట్లు పంపవలెను.

ప్రో పా ర్మా :

1975 ఫిబ్రవరి 1వ తేదీ నుండి రెండు యేండ్ల కాలము జనరల్ నిక్ వర్కింగ్ (బెయింగ్ నంబు గుణ పొందుటకు హెల్టు నిమిత్తము అంగీకారపు ప్రోఫార్మా:

1. హెల్టు విభాగము పేరు
2. పుట్టిన తేది (క్రిస్టియన్ శకము)
3. అర్హతలు :
హెచ్. ఎస్సి., ఎమ్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్ నందు ఉత్తీర్ణులైనారా, అయిన యెడల ఉత్తీర్ణత తెలుపు సర్టిఫికేటు యొక్క అటెస్టెడ్ కాపీ ఒకటి పంపవలెను.
4. (i) హెల్టు విభాగము (బెయింగ్ నందు ఉత్తీర్ణులు అయినారా,
(ii) చదివిన హెల్టు స్కూల్ పేరు, మరియు హెల్టు విభాగము (బెయింగ్ నందు నందు ఉత్తీర్ణత పొందిన యెడల మరియు నెల.
5. హెల్టు విభాగము (బెయింగ్ నందు ఉత్తీర్ణత పొందిన తరువాత హెల్టు విభాగము వివరము ఎలుసుకుంటే ...
6. ఫ్యామిలీ మంత్లీ 2 యిచ్చు, కులము, జిల్లా పేరు (బోయింగ్ నందు కేటగిరి పేరు, మరియు వివరము.
(i) ఎస్. ఎస్. ఎల్. సి. లేక మెట్రిక్ నందు ఉత్తీర్ణులైనారా, అయిన యెడల ఉత్తీర్ణత తెలుపు సర్టిఫికేటు యొక్క అటెస్టెడ్ కాపీ ఒకటి పంపవలెను.
7. ఇతర వివరములు మీ చేయుచున్న లభించిన యెడల దాన్ని కూడా తెలియజేయగలరు.

పూర్తి పేరు మీ యొక్క సంతకము

లేఖన స్థానము దరఖాస్తులు పంపు అధికారి యొక్క పేరు మరియు హోదా
(పెద్ద అక్షరములలో పేరు)

తేది ..... మీ .....

బీహార్‌లో పర్యటనకు ప్రతిపక్ష నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 11 : బీహార్‌లోని పరిస్థితి గురించి స్వయంగా తెలుసుకునే నిమిత్తం పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులు ఈ వారంలో బీహార్ పర్యటనకు వెళుతున్నారు.

నిన్నటిరోజున జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకుల ప్రతినిధి వర్గం సంగళవారం సాయంకాలం పాట్నా వెడుతోందని శ్రీ జ్యోతిర్మయిబోసు పత్రికా విలేకరులకు తెలియ జేశారు.

సి. పి. ఐ. తరఫున శ్రీ ఇంద్రజిత్‌గుప్తా కూడా పై నిర్ణయానికి అంగీకారం తెలిపారని ప్రతినిధి వర్గంలో, సి. పి. ఐ. ప్రతినిధి కూడా వుంటారని ఆయన చెప్పారు. జన సంఘం, సంస్థాకాంగ్రెసు, బి. ఎస్. డి. మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సోషలిస్టు పార్టీ, డి. ఎం. కె., ఆర్. ఎస్. పి. ప్రతినిధులు కూడా ఇందులో ఉంటారు.

ఈ ప్రతినిధి వర్గం పాట్నాలో సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణతో చర్చలు జరుపుతుందని శ్రీ బోసు చెప్పారు.

ఇదిలా వుండగా శ్రీ జయప్రకాశ్ నారాయణ పాట్నా గాంధి మైదాన్‌లో నవంబర్ 19వ తేదీన చేసే బహిరంగ సభలో ప్రసంగిస్తారని, 21న విమానంలో ఢిల్లీ వస్తారని తెలిసింది.

బీహారు మంత్రివర్గ పునర్నిర్మాణం జరగదు

—కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

పాట్నా, నవంబరు 11 : బీహారుమంత్రి వర్గ పునర్నిర్మాణం జరగదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవ్‌కాంత్ బారువా నేడిచ్చట ప్రకటించారు.

ఆయన ఢిల్లీ వెడుతూ పాట్నా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడుగా బీహారుప్రదేశ్ కాంగ్రెస్ సంఘాన్ని పటిష్టం చేయడం తన లక్ష్యమని, అందుకుగాను దానిని పునర్నిర్మాణం చేయబడుతున్నామని కూడా వివరించారు.

శ్రీనగర్, నవంబరు 11 : కాశ్మీర్ భద్రతా వ్యవహారాలపై ప్రధానమంత్రి ప్రతినిధి శ్రీ జి. పార్థసారథితో చర్చలు కొనసాగించేందనికి పై పెరిగిన్ట్ (ఫ్రంట్ అధ్యక్షుడు శ్రీ షేఖ్ అబ్దుల్లాకు నిన్న ఇక్కడి నుంచి సమాచారం అందింది. ఆంతకుముందు షేఖ్ అబ్దుల్లాను శ్రీ జేగ్ కలిసికొన్నారు. శ్రీ అబ్దుల్లా కూడా వచ్చే వారంలో ఢిల్లీ వెళ్లవచ్చు.

పంటలు దెబ్బతిన్న రాష్ట్రాలకు రు. 56.29 కోట్లు సహాయం

న్యూఢిల్లీ, నవంబర్ 11 : దుర్వర్షం, కొరవడ, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం 56.29 కోట్ల రూపాయల మేరకు స్వల్పకాలిక పంటల రుణాలు మంజూరు చేసినట్లు కేంద్ర వ్యవసాయశాఖ ఉపమంత్రి శ్రీ ప్రభుదాస్ పటేల్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈశాన్య ప్రాంతంలోని కొన్నిచోట్ల అతి వృష్టి, గుజరాత్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్, తూర్పుయు. పి., హర్యానా, పశ్చిమబెంగాల్‌లోని కొన్ని ప్రాంతాల్లో అనావృష్టివల్ల పంటలు దెబ్బతిన్నట్టు అయిన చెప్పారు.

పంటల విషయమై రాష్ట్రాలకు సలహాలు అందించేందుకు నిపుణుల బృందాలను కేంద్రం పంపిందని ఒక ప్రశ్నకు సమాధానంగా అయిన తెలిపారు. కేంద్రం నిల్వల నుంచి ఆహార ధాన్యాలను ఈ ప్రాంతాలకు సాధ్యమయినంత త్వరగా సరఫరా చేస్తున్నట్లు అయిన తెలిపారు.

ఫ్రీప్రెస్ వార్తాపత్రికల ప్రచురణ కర్తలచే లాకౌట్ ప్రకటన

బొంబాయి, నవంబరు 11 : ఫ్రీప్రెస్ గ్రూప్ వార్తాపత్రికలు (ప్రచురణ కర్తలయిన ఇండియన్ నేషనల్ ప్రెస్ (బొంబాయి) లిమిటెడ్ తమ సంస్థలో నిన్నటి ఉదయం నుంచి లెక్కగా, లాకవుట్ ప్రకటించారు.

పత్రికల ప్రచురణను, ఎంపికి ఎంత రాయంగా నవంబరు 5 నుంచి, ప్రతిష్ఠిత్ లోనూ పనివారు ఒక గంట సమ్మె జరపటం సాగించటంలో ఈ చర్య తైకొనబడిందని యాజమాన్య ప్రతినిధి ఒకరు తెలియ జేశారు.

యదేచ్ఛా పూర్వకంగా ప్రకటించిన యీ లాకవుట్ కన్నింపు చర్య అని, అఖిలభారత వార్తాపత్రిక ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. వై. కోల్‌హాట్‌కర్, భారతీయ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య—యు. ఎస్. డబ్ల్యు.జె. — అధ్యక్షుడు శ్రీ ఎస్. టి. కొల్సే ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు.

సిమ్లా ఒప్పందానికి అనుగుణంగా భారత్‌తో సంబంధాల మెరుగుదల : భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 11 : సిమ్లాఒప్పందం ప్రాతిపదికన్నే భారత్‌తో తమ సంబంధాలు మెరుగు పడగలవని పాక్ ప్రధాని భుట్టో లియాఖత్‌పూర్‌లో నిన్న ఒక బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

భుట్టో ప్రసంగాన్ని పాకిస్తాన్ టెలివిజన్ నిన్నటిరాత్రి ప్రసారం చేసింది.

పాకిస్తాన్ విదేశాంగ విధానం ఇప్పుడు సజావుగా అమలు జరుగుతున్నదని, విదేశీ బెదిరింపు ఉలియుందని తాను భావించుచుంటేనని భుట్టో వెల్కొన్నారు. పాకిస్తాన్ సమగ్రతకు ఇప్పుడు విదేశీ ప్రమాదమేదీ లేదని కూడా ఆయన అన్నారు.

బలూచిస్తాన్‌లో తిరుగుబాటును అణచివేశామని, నాయకత్వ సరిహద్దు రాష్ట్రంలో పరిస్థితి అదుపులో కలదని భుట్టో తెలిపారు.

పాకిస్తాన్‌ను ఎల్లప్పుడు వ్యతిరేకించే బాలీయ అవామీ పార్టీతో ప్రతిపక్షాలు చేతులు కలిపినందుకు ఆయన విమర్శించారు.

బాలీయ అవామీపార్టీ తన పేరును రాంగ్రెసు నుంచి ఎన్. ఎ. పి. గా మార్చుకున్నదని దానిమద్దతు ఎప్పుడు భారత్‌పైనా లేదా ఆప్ఘనిస్తాన్‌పైనా ఉంటాయని ఆయన ఆరోపించారు.

పాకిస్తాన్‌లో సుధ్యంతర ఎన్నికలు జరిపే ప్రశ్నలేదని ఆయన స్పష్టం చేశారు. భుట్టో ప్రస్తుతం సంబాల్‌పూర్‌లో పర్యటిస్తున్నారు.

తమిళనాడులో ధాన్య సేకరణధర తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబరు 11 : తమిళనాడులో పరిధాన్యం సేకరణకు రాష్ట్రప్రభుత్వం అధికధరలు ప్రకటించిందని, కాని యిప్పుడు రెమ్రైంద సేకరించేధాన్యానికి కేంద్రం తెలియజేసిన ధరలను నిర్ణయించడానికి అంగీకరించిందనీ, వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. జేడే నేడు రాజ్యసభలో చెప్పారు.

చమురు ధర నిర్ణయంపై ఆరబ్ దేశాల చర్చలు విఫలం

అబుదాబి, నవంబరు 11 : చమురు ధరను నిర్ణయించే విషయమై చమురు ఉత్పత్తిచేసే ఆరు ఆరబ్ దేశాల మధ్య నిన్న అంగీకారం కుదరలేదు. సమస్త పథకాన్ని రూపొందించుకోడానికి ఈ దేశాల ప్రతినిధులు ఇక్కడ సమావేశమై చర్చలు జరిపారు.

ఈ చర్చలలో సౌదీ అరేబియా, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్, క్వాటర్, ఇరాన్, ఇరాక్, కువైట్‌లు పాల్గొన్నవి.

అంతర్జాతీయ చమురు కంపెనీల లాభాలను తగ్గించే పథకాన్ని తాము అమలు పరగలమని సౌదీ అరేబియా, యునైటెడ్ ఆరబ్ ఎమిరేట్స్, క్వాటర్‌లు విడిగా ప్రకటించాయి. ఈ పథకం ప్రకారం చమురు ధర కొద్దిగా పెరుగుతుంది.

డిసెంబరు 12 న వియన్నాలో పెట్రోలియం ఎగుమతి దేశాల సమావేశం జరుగనున్నది. అప్పటివరకు చమురు ధరను నిర్ణయించడాన్ని వాయిదా వేయాలని ఇరాన్, ఇరాక్, కువైట్‌లు అంగీకారానికి వచ్చాయి.

చమురు వ్యాపారంచేసే పెద్ద కంపెనీల లాభాలను తగ్గించాలన్న తమ పథకాన్ని వెంటనే అమలు జరుపదలంచామని సౌదీ అరేబియా మంత్రి షేక్ అహ్మద్ జాకియమాని చెప్పారు.

భారత్—పోలెండ్ వాణిజ్య చర్చలు

న్యూఢిల్లీ, నవంబర్ 11 : పోలెండ్—భారత్‌ల మధ్య కొత్తవాణిజ్య ఒప్పందాన్ని గురించి వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ నైటి. పి నాయకర్వాన భారత వాణిజ్య ప్రతినిధి వర్గం వార్సాలో పోలిష్ ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించినట్టు వాణిజ్యమంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

హైదరాబాద్, నవంబరు 11 : నిన్న ఆహ్మదాబాద్‌లో అనుమతిలో చేరిన రాష్ట్ర గవర్నర్ శ్రీ బందూఖాన్ దేశాయ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతోందని, ఎందోకు నడవలేనని వనిలేదని వేదనుమంత్రి శ్రీ చెంగారావుకు వర నూనం అయింది.

శనగపొట్టు పేరిట బియ్యం రవాణా: నెల్లూరువద్ద పట్టివేత

నెల్లూరు, నవంబరు 11 : నెల్లూరు ప్రభుత్వ ఆహారమంత్రి సమీపంలో ముద్రాసుకు లారీలో రవాణా చేస్తున్న 85 బస్తాల బియ్యాన్ని, 65 బస్తాల శనగ పొట్టును సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వీరభద్రరావు పట్టుకున్నారు. శనగపొట్టు పేరిట సరుకును అనుమతి పొందకుండా మద్రాసుకు ఎగుమతి చేస్తున్నారు. బియ్యం బస్తాలపై శనగ పొట్టు బస్తాలు వేశారు. పి. రామకృష్ణయ్య, బత్తుల వెంకటేశ్వర్లుల ఆదేశ్టే చేశారు. లారీని స్వాధీనపరుచుకున్నారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ జి. ఎస్. అవార్య ప్రత్యక్ష పర్యవేక్షణ సాగిస్తున్నారు. (స్వ.వి.)

శ్రీయుతులు జి. తిమ్మారెడ్డి పి. చెన్నారెడ్డి విదేశ పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 11 : తూర్పు ఆసియా దేశాలలో వ్యవసాయాభివృద్ధి, సహకార పరపతిసౌకర్యాలు అధ్యయనం చేసేందుకుఇరవై మంది సభ్యులతో కూడిన అధికార బృందం ఢిల్లీనుండిబయలుదేరింది. ఆంధ్రప్రదేశ్‌నుండి ఆర్థికగడ్డ సహకార భూమి తనఖా బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ జి.తిమ్మారెడ్డి, కర్నూలు సహకార భూమి సహకార బ్యాంకు ప్రెసిడెంటు శ్రీ పి. చెన్నారెడ్డి ఆ బృందంలో వున్నారు. వారు సందర్శించే రెండు నెలల పర్యటనలో సింగపూరు, తాయిలాండ్, జపాన్, కొరియా, హాంగ్‌కాంగ్ దేశాలలోని వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను పరిశీలిస్తారు.

ఢిల్లీలోని ఇండియన్ ఫార్మ్ ఎడ్యుకేషన్ సొసైటీకు యీ అధికార బృందం విదేశ పర్యటనను రూపొందించింది.

మూలుగు తాలూకాలో జంట హత్యలు

హైదరాబాదు, నవంబరు 11 : వరంగల్ జిల్లాలోని ములుగు ప్రాంతంలో ఉగ్రవాదుల దళం ఒకటి మొన్న సాయంకాలంఇద్దరు వ్యక్తులను హత్యచేసినట్లు పోలీసు కేంద్ర కార్యాలయానికి నేడు వార్త అందింది.

రంగట్టు నాయకత్వాన గల ఉగ్రవాదుల దళం ఏటూరు నాగారం గ్రామానికి వెందిన షేక్‌ముదాల్‌ను గొడ్డలితో నరికి చంపారని, ఆ తర్వాత గోనుపల్లి వెళ్లి, బగ్గయ్య అనే వ్యక్తిని కాల్చివేశారని, బగ్గయ్య అనుమతికి రీసుకొని వెడుతుండగా మరణించాడని పోలీసు వర్తమానం తెలుపుతోంది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పొదుపునకు మరొక ప్రాజెక్టు

హైదరాబాద్, నవంబరు 11 : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తిని పొదుపు చేయడం కొరకు మరొక ప్రాజెక్టుకు రూపకల్పన విద్యుత్ బోర్డు వారు 20 లక్షల రూపాయలకు పైగా యిచ్చిన మంజూరు చేసినట్లు నేడిక్కడ అధికారులు తెలుపుతున్నారు. ఇతరులకు తెలియనేయబడింది.

తూర్పు గోదావరి జిల్లాలోని రామచంద్రపురం తాలూకాలో ఏర్పాటయ్యే ఈ ప్రాజెక్టు విద్యుత్సరఫరాలో నష్టాలను తగ్గించడానికి ఎంతో దోహదపడింది. అలా పొదుపు చేసిన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తికి మరింతగా వినియోగించుటకు ఉపయోగిస్తారు.

రాష్ట్రంలో త్వరలో ఇలాంటి ప్రాజెక్టులు 3 మంజూరయినాయి.

విమాన సర్వీసుల పునరుద్ధరణ కృషి

సింధూరు, నవంబరు 11 : మంగళూరు నుండి రద్దు అయిన విమాన సర్వీసులు కొన్నింటినయినా పునరుద్ధరించడానికి కృషి జరుగుతున్నదని రక్షణ, భవనాల శాఖ మంత్రి శ్రీ ఉమాసోలా సెంక్రటాపు యిక్కడ చెప్పారు. హైదరాబాద్ రెండు రోజుల సంబంధ ప్రారంభిస్తున్న తరువాత విశాఖపట్నం, హైదరాబాద్‌ల మధ్య నడుస్తున్న ఎయిర్ బస్సు నడిపే ప్రతిపాదన బడ్జెట్టులు. (స్వ. వి)

ఒక్క ఎలికాన్ మాత్రమే ఎన్నిక చేసుకునేందుకు విస్తారమైన శ్రేణిని సమర్పిస్తోంది. భారతదేశంలోని అత్యుత్తమ శ్రేణి

రిడక్షన్ గేర్ యూనిట్లు

ఎస్.ఎస్.ఎస్.ఫుట్ మౌంటెడ్ హారిజాంటల్ టైప్



సి.వి.డబ్ల్యు.ఆర్. వెర్టికల్ షాఫ్ట్ ఎలివేటర్ టైప్



ఎస్.వి.డబ్ల్యు.ఆర్. ఫుట్ మౌంటెడ్ వెర్టికల్ టైప్



ఎస్.ఎమ్.డబ్ల్యు.ఆర్. షాఫ్ట్‌మౌంటెడ్ టైప్



హెవీ డ్యూటీ హెలికల్ రిడక్షన్ గేర్స్ వర్మ్ హెలికల్ షాఫ్ట్



స్పైరల్ బెవెల్ & బెవెల్ యాంగిల్ షాఫ్ట్‌తో కూడిన హెలికల్ రిడక్షన్ గేర్లు



ELECON

ఎలికాన్—భారతదేశంలో ప్రసిద్ధి కెక్కిన యాంత్రిక పరికరముల ఉత్పాదకులు.

తయారుచేయువారు :
ఎలికాన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్
వల్లభ్ విద్యానగర్ 388 120 (గుజరాత్)

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :
ది మిల్లింగ్ ట్రేడింగ్ కంపెనీ ప్రై. లి.
3-4-529/2/5, లింగంపల్లి, హైదరాబాద్-27
గ్రామ్స్: ELECON ఫోన్: 34763

స్టాకునుండి లభిస్తాయి—త్వరితమైన డెలివరీ

everest/884b/EEC. II

దీపావళికి ధరల తగ్గింపు

పిసిఎమ్ పిస్తాలు అన్నింటిపైన 10% తగ్గింపు :

అందమైన పీటలు, అత్యద్భుతమైన తువ్వాళ్లు, చక్కటి నాటింగులు, షర్టింగులు, పర్దా బట్టలు—డి.సి.ఎమ్. మిల్స్ వారి అన్ని రకాల నాణ్యమైన వస్త్రాలపై ఆత్యధికంగా పొదుపు. మరియు, ప్రతి ఒక్క లార్డ్ జేమ్స్ షర్టు లేదా పాంటు. మీకు ఒక ప్రత్యేకమైన చేలా తువ్వాలు, లేదా 10% ధర తగ్గింపు లభిస్తుంది!

ఈ ప్రత్యేక పొదుపాయం, మీకు డి.సి.ఎమ్. వారి అన్ని రిటై

హైదరాబాద్‌లోని స్థానిక నిధులను వసూలు పత్రత్తి పరిశీలకుడు

వెల్ఫేర్ ఆఫీసర్ కావలెను

అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీస్ నిబంధనల ననుసరించి అవసరమైన అర్హతలు కలిగియుండుటయే కాక, ఒక ప్రఖ్యాత సంస్థయందు కనీసం మూడు సంవత్సరముల పనిచేసిన అనుభవము పొందియుండవలెను. పూర్తి ఆత్మవిశ్వాసంతో పదిరోజులలోగా, వయసు, అర్హతలు, అనుభవము, కోరుతున్న జీతము వగైరా వివరములతో దరఖాస్తులను పోస్టు బాక్సు నెం.**1804**, హైదరాబాద్—500020 అను చిరునామాకు పంపవలెను. దరఖాస్తులు ఉంచిన కవరు పైభాగంలో "వెల్ఫేర్ఆఫీసర్ ఉద్యోగమునకు దరఖాస్తు" అని స్పష్టంగా వ్రాయవలెను.

నిర్యాణం

నా తండ్రిగారైన

మల్లంపాటి నాగయ్య

తేది 4-11-74 సోమవారం స్వర్గస్థులైనారు. కనుక తేది 14-11-74 గురువారము రోజున పెద్దకర్మ పక్కలగడ్డ గ్రామంలో జరుపబడును గాన తెలియపరచబడినది.

పక్కలగడ్డ, 6-11-74 } ఇట్లు, కుమారుడు మల్లంపాటి వెంకటేశ్వర్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

వేలం నోటీసు

కర్నూలుజిల్లా, ఆత్మకూరు గ్రామములోనూ, బైర్లూటి మరియు రోళ్లపెంట లోనూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే నిర్వహింపబడుచున్న, టింబరు మరియు వంటచెరకుల డిపోలలోని కలపను మరియు వంటచెరకులను ఆత్మకూరు డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్ వారిచే గాని లేక వారిచే అనుమతింపబడిన యితర యే ఆఫీసరువారిచేగాని ఈ క్రింద కనుపర్చిన తేదీలలో బహిరంగముగా వేలం వేయబడును.

వేలపు తేది	డిపో పేరు	సరకు వివరములు కలప—టన్నులలో	వంటచెరకు
18—11—1974 ఉ. 10—00 గం.లకు	నవర్నమెంటు డిపో, రోళ్లపెంట	ఘ.మీ. —	ఘ.మీ. 1000
18—11—1974 మ. 12—00 గం.కు	నవర్నమెంటు డిపో, బైర్లూటి	200	1000
19—11—1974 ఉ. 11—00 గం.కు	నవర్నమెంటు డిపో ఆత్మకూరు	50	200

(సం) ఎన్. రామకృష్ణారావు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, ఆత్మకూరు.

శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం, ద్వారకాతిరుమల

(ఏలూరు తాలూకా, ప.గో.జిల్లా, (ఆంధ్రప్రదేశ్) పిన్ : 534426

తల నీలాల వేలం నోటీసు

భక్తులద్వారా సమర్పించబడిన తలనీలాలు, దేవస్థానం ఆవరణలో తేది 22—11—74 మ. 3 గంటలకు బహిరంగ వేలములో విక్రయించబడును. కేశముల పొడవు మరియు తూకము సుమారుగా తెలుపబడినది. న్యాయము యథాతథస్థితిలో ఉంటూ, సౌకర్యంగా ఉండేందుకుగాను ఈ క్రింది లాట్లలో వేలం వేయబడును. ఆసక్తిగల పాటదారులు ప్రతిరూపానికి ఎదురుగా తెలియపర్చిన ప్రాథమిక డిపాజిటును చెల్లించి వేలములో పాల్గొనుటకు అర్హత పొందవలెను. టెండర్లు అంగీకరించబడవు.

గ్రేడు	సుమారు పొడవు	సుమారు బరువు కేజీలలో	లాట్ల సంఖ్య	ఒక్కొక్క లాటుబరువు కేజీలలో	ఒక్కొక్కలాటుకు ప్రాథమిక డిపాజిటు
1.	22 సెం.మీ. అంతకుమించి	1513	8	200	రు. 1000
2.	15 సెం. మీ అంతకుమించి	2445	8	300	రు. 500
3.	15 సెం.మీకు లోపు	6466	11	600	రు. 250

వేలము కమీషనర్, ఎండోమెంట్సు డిపార్టుమెంటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారి ఆమోదమునకు లోబడి యుండును. వేలమునకు సంబంధించిన యితర షరతులు నిబంధనలను ఈ క్రింది సంతకపుదారు నుండి తెలుసుకొనవచ్చును.

(సం.) డి. ఎస్. శాస్త్రి,
అసిస్టెంటు కమీషనర్, అండ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ద్వారకా తిరుమల, తేది 31—10—1974 }

సింగరేణి కాలరీస్ కంపెనీ లి.

టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపర్చిన పనులకు వేడుకున్న వ్యక్తి లిమిటెడ్ కంట్రాక్టర్లనుండి, ప్రఖ్యాత సంస్థల నుండి ఈ క్రింది సంతకపుదారునిచే సీలువేసిన టెండర్లు కోరబడినవి.

పని పేరు	సుమారు విలువ	ధరావతు	టెండరు ఫారంఖరీదు	కాలపరిమితి
	రు.	రు.	రు.	
రామకృష్ణాపూర్‌లో వైట్‌వాష్ డింగ్ వేయుటతో ట్రాస్ డ్రెయినేజి పనులు (మిగులు పని)	4,81,000	9,620	10	కాంట్రాక్టు అప్పజెప్పినతేదినుండి 9 నెలలు

1. టెండరు ఫారములు 18—11—1974 సా. 4 గం. వరకు విక్రయించెదరు.
2. టెండర్లు 19—11—1974 సా. 5 గంటల వరకు స్వీకరించెదరు.
3. టెండర్లు 23—11—1974 మ. 12 గంటలకు తెరవబడును.
4. టెండరు ఫారములు, షెడ్యూలు అన్‌కాంటిటీస్, స్పెసిఫికేషనులను పైన తెలియపర్చిన వాని ఖరీదును చెల్లించి అన్ని పనిరోజులలోనూ ఆఫీసు పనివేళలలో అనగా ఉ. 9 నుండి సా. 4గంటల వరకు అకౌంట్సు ఆఫీసర్ (III) వారిఆఫీసు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్‌పోస్టు పత్తను లేక డివిజినల్ జనరల్ మేనేజర్, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, బెల్లంపల్లిపోస్టు లేక డివిజినల్ జనరల్ మేనేజర్, ఎస్. సి. కంపెనీ లిమిటెడ్, రామగుండం డివిజన్‌పోస్టు, గోదావరిఖనివారిఆఫీసులలో సంపాదించవచ్చును.
5. ధరావతుమొత్తము అకౌంట్సులఆఫీసర్(III), కొత్తగూడెం కాలరీస్‌లేక డివిజినల్ జనరల్ మేనేజర్, బెల్లంపల్లిలేక డివిజినల్ జనరల్ మేనేజర్, రామగుండండివిజన్‌పోస్టు, గోదావరిఖని వారి ఆఫీసులో నొకటిగా చెల్లించవచ్చును. లేదా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెంకాలరీస్‌పేర్న పక్రకుంగా సిండార్స్‌చేసిన బ్యాంక్‌ఫిక్స్‌డ్‌డిపాజిటు రసీదులను దాఖలు చేయవచ్చును. ధరావతు చెల్లించినట్లు రసీదుగాని, బ్యాంకుఫిక్సుడ్ డిపాజిటు రసీదుగాని జతపర్చిన టెండర్లను మరియు ధరావతు చెల్లించిన వివరములను, నీళ్లు టెండరు కవరుపైన స్పష్టంగా వ్రాయబడిన టెండర్లు చెల్లుబాటుకావు. టెండరులోపున్న విలువలు ధరావతు తేది జమపర్చుకోవలసే అభ్యర్థనలు పరిశీలింపబడవు. బ్యాంకు గ్యారంటీలు ఆమోదింపబడవు.
6. ఏ కారణము చెప్పకుండా ఏ టెండరునైనను పూర్తిగా లేక పాక్షికంగా నిరాకరించుటకు లేదా అంగీకరించుటకు ఈ క్రింది సంతకపుదారునికి హక్కు గలదు.
7. టెండరు నిబంధనలకు జతపర్చిన రిజిస్ట్రేషను ఫారమును భర్తీచేసి, టెండరు ఫారము నకు జతపర్చి పంపినవారల్ని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో జాబితాలో నమోదు చేయబడుతారు కనుక.

కొత్తగూడెం కాలరీస్, తేది 13—10—1974. } జనరల్ మేనేజరు.

కనిపించుటలేదు

ప్రియ ఇందుమతిలో సుగ్రాంతైన కుమారుడు.

మీ అమ్మ, నాన్న చాలా బాధపడుతున్నారు. నీవు వెక్కడున్నా తిరిగా ఇంటికి రావలసినదు. భరించలేని బాధలు : రాత్రిగాను, అర్ధ రాత్రిగాను కూడా. వయస్సు : 12సంవత్సరాలు. పైన చెప్పినట్లుగాను మరియు ఎరుపు రంగు చొక్కా, నీలి రంగు ప్యాంటు ధరించి ఉన్నాడు. అల్లరి చేయడం అలవాటు. ఎవరైనా చూసినట్లయితే ఇచ్చినట్లు అడ్రసు తెలుపగలరు. ఇచ్చినట్లు తగిన పారితోషికము ఇవ్వబడును.

అడ్రసు: సేలు మహానాడుమగారాలైన్, బ్యాంకర్స్, సివిలైన్సు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్.

ప్రకటన

మేమారు మి. 2—11—74 న ప్రచురించిన పేపరులో ఇచ్చిన ప్రకటనలో పొరపాటుగా మేమారు మండలం గ్రామములో శ్రీ నిలపాల కృష్ణారావు (సుమారు) గారి ఆధ్వర్యములో సంబంధము చేసారు.

నేటినుండి మ్యాట్నీతో
విజయవాడ-మేనక (A.C)
రక్తకామ రాకాసి
TASTE THE BLOOD OF DRACULA
(కలర్)

రేడియో శ్రోతలకు దీపావళి కానుక!

వరుసగా రెండు సంవత్సరాలు ఉత్తమ దర్శకునిగా ప్రభుత్వంచే బంగారు నందులు అందుకున్న... శ్రీ కె. విశ్వనాథ్ అమ్మమనసు నవంబర్ 16న విడుదలవుతున్న సందర్భంగా దీపావళి నాటి రాత్రి 9-30 గంటలకు విజయవాడ, హైద్రాబాద్ వివిధ భారతిలో ప్రత్యేక కార్యక్రమం సమర్పిస్తారు! తప్పక వినండి!

విజయలక్ష్మి మూవీస్ చిత్రం!

స్థాపితం : 1903 ఫోన్ : 73687

ది విజయవాడ సోషల్ క్లబ్ & లిటరరీ సొసైటి

(రిజిస్టర్డు)
నెహ్రూ రోడ్ (రైల్వే స్టేషన్ రోడ్) విజయవాడ—1.

నాటకపోటీలు

ప్రథమ బహుమతి రు. 1116— ద్వితీయబహుమతి రు 516—

త్వరలో జరుగనున్న విజయవాడ సోషల్ క్లబ్ అండ్ లిటరరీ సొసైటీ వజ్రోత్సవాల సందర్భంగా మేము నిర్వహించనున్న నాటక పోటీలు నిష్ణాత ప్రాలిపదికన్నై యావదాంధ్రప్రదేశ్‌కు వర్తియించేయదానికి సిద్ధమైయుండామని తెలుపడానికి ఆనందిస్తున్నాము.

సాంఘిక నాటకాలను ప్రదర్శించదలచిన లవత్సాహిక నాటక సమాజాలవారు 25—11—74 తేదీలోగా రు. 25/—లు ప్రవేశరుసుములో పాటు దరఖాస్తులను, తాము ప్రదర్శించదలచిన నాటకం స్క్రిప్టును పంపాలి. ఉత్తమ ప్రదర్శనలకు ప్రథమ బహుమతి రు. 1116/—లు, ద్వితీయ బహుమతి రు.516/—లు, స్క్రూటినీలో ఎన్నికైన నాటకాలను ప్రదర్శించడానికి విజయవాడ సమాజాలవారికి రు. 150/—లు వంతున, యితర ప్రాంతాల సమాజాలవారికి రు. 250/—లు వంతున భర్చులు యీయబడును. వివరాలకు :—

మానేపల్లి వెంకట రాధాకృష్ణమూర్తి, అధ్యక్షులు. కాకరపర్తి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి.

సంతానం లేనివారికి సంతాన ప్రాప్తి

మీకు పిల్లలు కలుగలేదని నిరాశపడవద్దు ఎందుచేతనంటే అర్హత్ జన్ ఆరోగ్య సదన్ అనుభవజ్ఞులైన వైద్యులు 45 సం.ల వయస్సు పైబడిన సంతాన హీనులకు పిల్లలు పుట్టడం సాధ్యం కాగల కొన్ని భారతీయ మూలికా ఔషధాలను కనిపెట్టారు. వేలాదిమంది ఈ మహత్తర విధానముతో సంతాన ప్రాప్తి పొందారు. పిల్లలు కావాలనే దంపతులు స్వయంగా వచ్చి సంప్రదించండి. గమనిక:—పరీక్ష ఫీజు రు. 20.

ఆస్తమా (ఉబ్బసం) ఎపిలెప్సి (మూర్ఛ)

పై దీర్ఘ వ్యాధులకు కూడా సంప్రదించండి.

ప్రయోగంతో తొలిసారిగా డా.మహేష్‌శాస్త్రి—స్వయంగా కనిపెట్టిన "సీటిల్ క్యూర్" మూడి చికిత్స ద్వారా నివారణ చెయ్యబడుతుంది. రోగమెలాంటి దీ దాస్తి లేకుండా మూడితో పాటవడం మూలంగా వ్యాధులు సమూలంగా నిర్మూలింపబడుతాయి.

గమనిక:—రుసుము ప్రతి ఒక్కరికి రు 10. మందులవర్తులు అయితే. మందులు అన్ని దాతలు గారివద్దనే అభించగలవు.

జన్ ఆరోగ్య సదన్ ఆయుర్వేదాచార్య డా. మహేష్‌శాస్త్రి (రిజిస్టర్డ్ ఫిజిషియన్ అండ్ సర్జన్) వ్యాధిగ్రస్తుల కోరికపై ఈ క్రిందిచోట్ల వ్యాధుల చేస్తున్నారు. స్వయంగా సంప్రదించండి.

ఒంగోలు	17—11—74	హోటల్ లక్ష్మీ, బి.టి.రోడ్.
నెల్లూరు	18, 19—11—74	శ్రీ కోసూరి లక్ష్మి, కొత్తవ్యాంకు సిబ్బందిగా
కడప	20—11—74	ద్వారకా లాడ్జి
తిరుపతి	21—11—74	బాలాజి లాడ్జి
మదనపల్లి	22—11—74	బ్యూలా లాడ్జి పి.టి.సి. రోడ్
అనంతపురం	23—11—74	హోటల్ లారెన్స్, న్యూటౌన్
కర్నూలు	24, 25—11—74	టవర్ లాడ్జ్ హోటల్.

రోజూ సంప్రదించు వేళలు ఉదయం 9 నం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు

H. O. జన్ ఆరోగ్య సదన్, లక్నో-5. (యు. పి.)

Suvarna



అరబ్‌ల పోరాటానికి బంగ్లాదేశ్ మద్దతు: ముజిబ్ ప్రకటన

ఢాకా, నవంబరు 11 : ఇజ్రేల్ ఆక్రమించుకున్న భూభాగాల పునః స్వాధీనానికి అరబ్‌లు ఒకటే పోరాటాన్ని తమ దేశం పూర్తిగా సమర్థిస్తున్నట్లు, బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్ నేడు ఇక్కడ చెప్పారు.

తమ ఆరు లోటస్ పర్యటనానంతరం స్వదేశానికి తిరిగి వచ్చిన తరువాత బంగ్లాదేశ్ ప్రధాని మాట్లాడుతూ, పాలస్తీనా ప్రజల హక్కులు పునరుద్ధరించబడేవరకు తమ దేశం ఇజ్రేలును గుర్తించబోదని అన్నారు.

అరబ్ భూభాగాల నుంచి ఇజ్రేల్ వెంటనే వైదొలగాలని ఆయన కోరారు.

పాకిస్తాన్‌లో బంగ్లాదేశ్ సంబంధాలను గురించి ప్రస్తావించగా, ఢాకాలో యుద్ధం లేదు, పశ్చిమాసియాలోను, సర్వత్రా శాంతి నెలకొనాలని తమ దేశం కాంక్షిస్తున్నదని ముజిబ్ అన్నారు.

"శాంతియుత సహజీవనం, నిబంధ విధానం మన పాలన విధానం ఉంది. మేము శాంతియుతంగా జీవించుచున్నాము" అని బంగ్లాదేశ్ ప్రధాని అన్నారు.

పాక్ యుద్ధ ఖైదీలందరిని తమ ప్రభుత్వం విడుదల చేసిందని, సిమ్లా, నిల్వలు ముప్పగుమాటి నిషయంలో బంగ్లాదేశ్‌కు రావలసిన వాటాను పాకిస్తాన్ ప్రభుత్వం యివ్వాలని ఆయన కోరారు.

మగనాలు హత్య: ఉంపుడుకత్తె దురాగతం

కర్నూలు, నవంబరు 11 : కర్నూలు తాలూకా గుడిపాటి గ్రామంలోని జి. తిమ్మారెడ్డి భార్య శివమ్మను ఒబులమ్మ కత్తితో పొడిచినట్లు తెలుస్తున్నది. శివమ్మ కర్నూలులో వుంటున్నది. ఒబులమ్మ తిమ్మారెడ్డి వుంపుడుకత్తె అని చెబుతున్నారు. కత్తిపోట్లలో శివమ్మ మరణించింది. శివమ్మను పొడిచి ఒబులమ్మ తాను కూడా పొడుచుకున్నదట. ఒబులమ్మ పరిస్థితి ప్రమాదకరంగా వుంది. కర్నూలు జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

ఒబులమ్మ చాలాకాలంగా తిమ్మారెడ్డితో సంబంధం కలిగి వుందని ఇటీవల తిమ్మారెడ్డికి అక్క కూతురితో వివాహమైందని ఆ కచ్చతో తిమ్మారెడ్డి లేనప్పుడు వారి ఇంటికి వెళ్లి ఒబులమ్మ శివమ్మను పొడిచిందని చెబుతున్నారు. (స్వ.వి.)

—:o:—

ఉయ్యూరు సమితిలో కలరా

గన్నవరం, నవంబరు 11 : ఉయ్యూరు సమితి మర్రివాడలో 13 మందికి కలరా వ్యాపించగా వీరిలో ముగ్గురు మరణించారు. తూసిల్‌దారు శ్రీ షరీఫ్ నిన్న మర్రివాడ వెళ్ళారు. కాటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అచ్చటి ప్రజలకు కలరా ఇంజక్షన్లు ఇచ్చారని సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు తెలియజేశారు.

లారీ ప్రమాదం

కంకిపాడు సమితి కాట్టూరుకి చెందిన శ్రీ కొనకళ్ళ సూర్యనారాయణ గతరాత్రి విజయవాడ నుంచి బస్సులో గుడవల్లి వద్ద దిగివస్తుండగా ఏలూరువైపు నుంచి వస్తున్న లారీ ఒకటి అతనిని ఢీకొన్న ఫలితంగా అవ్యక్తి అక్కడికక్కడే మరణించారు. లారీ పరారీ అయింది. వివరాలు తెలియ లేదు. (స్వ.వి.)

20 కి. మీ. పరుగు పందెం : ఏలూరు బాలుని ప్రతిభ

గుంటూరు, నవంబరు 11 : గ్రామీణ ప్రాంతాల బాలబాలికలక్రీడల పోటీలు రాష్ట్ర స్థాయిలో యిక్కడ స్టేడియంలో యిటీవల జరిగాయి.

20 కి. మీ. పరుగు పందెంలో జి. మల్లిఖార్జునరావు (ఏలూరు) ప్రథములుగా వచ్చారు. 1గం.22.ని. 12సె. పరుగెత్తారు. వి. నారాయణస్వామి (విత్తూరు) బి. మోహన కుమార్ (గుంటూరు) ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించారు. నిడి చేలో మీటరుల పరుగు పందెం జి. సుదర్శన్ (నిజామాబాద్) 37 ని. 23 సె. ప్రథమ, సి.హెచ్. బెనర్జీ బాబు (ప. గో.) 38 ని. 9 సె. ద్వితీయ ఆర్. వెంకటేశ్వరరావు (సికింద్రాబాద్) 38ని. 53 సె. తృతీయ దూరపు పోటీలను రాష్ట్ర క్రీడా మండలి కార్యదర్శి శ్రీ ఎ. ఎ. ఎస్. ప్రసాద్ ప్రారంభించారు. సోమను సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు గట్టి బందోబస్తు ఏర్పాటులు చేశారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షతవహించారు. గుంటూరు జిల్లా జడ్జి శ్రీ జి. రామానుజులు, నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. జిల్లా విద్యాధికారి కె. సావిత్రి నివేదిక సమర్పించారు. శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

పై పోటీలు 20 సంవత్సరాలలోపు బాలురకు నిర్వహించారు. (స్వ.వి.)

ప్రకటన

Limited copies Available

శ్రీ శారదా S.C.E.R.T. Model బుక్స్ ప్యాన్ తెలుగు గైడ్ 7వ తరగతి. వివరములకు మేనేజర్ శ్రీ శారదా పబ్లిషింగ్ హౌస్ యలకుర్రు (పయా) నిడుమోలు, కృష్ణాజిల్లా

రేపే విడుదల - ఉదయం ఆటతో
విజయవాడ — లీలామహల్‌లో
ఎం. జి. ఆర్., జయలలిత, ఎం. ఆర్. రాధ, చంద్రకళ, నాగేష్, సంధ్యారాణి, అశోకన్ మొదలగువారు నటించిన,
కోటి రూపాయల వ్యయంతో, జపాన్ ఈస్టమన్ 70, అమెరికా, లాయిలాండ్, హాంగ్‌కాంగ్ దేశాలలో నిర్మించిన భారీ చిత్రం.
ఎం. జి. ఆర్. పిక్చర్స్ వారి : "ఉలగం సుట్టుం వాలిబన్"
(తులగం) సినిమాస్కోప్ కలర్.
దర్శకత్వం : ఎమ్. జి. ఆర్. రాజశ్రీ సిలేలు.

ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకు పోయేటట్లు చేసే అద్వితీయమైన ఔషధం



ప్రిపరేషన్ హెచ్ *

అమెరికన్ డాక్టర్లవల్ల పరిశీలించబడింది ఉచితం!

- నిమిషాల్లో దురదను పోగొట్టుచుంది.
- వాపును సొప్పిని నివారించుచుంది.
- శీఘ్రమైన సందర్భములలో తప్ప, ఆపరేషన్ అవసరం లేకుండానే మొలలు ముడుచుకుపోయేటట్లు చేస్తుంది.
- బాధపెట్టే బాధ లేకుండా విశేషమైనట్లు చేస్తుంది.

మూలవ్యాధిని గురించి వివరణాత్మకమైన చిన్న పుస్తకం ఒక ఉచిత ప్రతి కోసం (25 పైసల తపాలా బిళ్లలను జతపరచి) డిపార్టుమెంట్, PH 62 A పోస్టు ఆఫీస్ బాక్స్ నం. 10133 బొంబాయి 400 0012, నేరే వ్రాయండి.

*Regd. User of TM : Geoffrey Manners & Co. Ltd.
743-PH-92 TEL

10%
పండుగల శుభ సమయమున ప్రత్యేక రిబేటు
తేదీ 14-11-74 వరకు
Co-optex HANDLOOM FABRICS Butterfly is Handloom
your money's worth
ELEGANT
* on silks 10%+10%

22 ఏళ్ల అందాల మూలా, జేతుంది త్వరలో చక్కని వధువు

మిలమిలా మెరిసే ఆమె చర్మాన్ని సంరక్షిస్తూన్నది—
శుద్ధమైన, సున్నితమైన సహజమైన సోపు.

మైసూర్ శాండల్

మైసూర్ శాండల్ సోపు. మీ చర్మాన్ని నిర్మలంగా, మృదువుగా మరియు మిలమిలా మెరిసేటట్లు వుంచడానికి.

తయారుచేయువారు:
గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు.

ఏకైక విక్రయ ప్రతినిధులు: మైసూర్ సేల్స్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్ బెంగుళూరు - బొంబాయి - న్యూఢిల్లీ - కలకత్తా - మద్రాసు - సికింద్రాబాద్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.